

# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

బుధవారం | 26 | జూన్ | 2024 పేజీలు: 9

# గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

### చట్టంపై అవగాహనా సదస్సు - ఆదనపు కలెక్టర్ బి.ఎస్.లత




2



# జిల్లా నుండి ఇసుక, ఒండ్రు మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి

### ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ సహించేది లేదు

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్లగొండ జూన్ 25(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితులలో జరగకూడదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం అయన రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో ఇసుక ,ఒంద్రు మట్టి, మొరం అక్రమ రవాణా, అదేవిధంగా ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు అలాగే ఒంద్రు మట్టి సైతం రవాణా చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని దీనిని అరికట్టేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలోని బృందాలు ఏర్పాటు చేస్తామని,ఈ బృందాలు పకడ్బందీగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక అందాల్సిన అవసరం ఉందని, మండల స్థాయి బృందాలు, గ్రామస్థాయి బృందాలు బాగా పనిచేసి నట్లయితే ఇసుక ఆక్రమ రవాణాను అరికట్ట వచ్చని అన్నారు. ఇందుకుగాను డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డిఎస్పి, డివిజనల్ పంచాయతీ అధికారి, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఉన్నచోట మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా మండల స్థాయిలో

..మిగతా 2లో

# పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

### విద్యతో పాటు,నాణ్యమైన ఆహారం అందాలి

### మహిళ శిశు సంక్షేమ,వయోవృద్ధుల శాఖ రాష్ట్ర కార్యదర్శి వాకాటి కరుణ



సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 25(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించాలని రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ,వయో వృద్ధుల శాఖ రాష్ట్ర కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ లతో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఉన్నతాధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అలాగే కొత్త పుస్తకాలు వచ్చినందున ఆదిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిదంగా

..మిగతా 2లో

# ఎంపీగా కుందూరు రఘువీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

### నల్లగొండ ఎంపీ ప్రమాణ స్వీకారం సందర్భంగా పలువురు సన్మానం

2







2

### అందరికి ఆమోదయోగ్యంగా

# రైతు భరోసా, రుణమాఫీ పథకాలు

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



## ఎంపీగా కుందూరు రఘువీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**నల్లగొండ ఎంపీ ప్రమాణ స్వీకారం సందర్భంగా పలువురు సన్మానం**

నిడమానూరు, జూన్ 25 (ప్రజాజ్యోతి): నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా కుందూరు రఘువీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళవారం ఢిల్లీలో నిడమానూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం ఆధ్వర్యంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డిని ఘనంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, త్రిపురారం జడ్పిటిసి ధనావత్ భారతి భాస్కర్ నాయక్, నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి,నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, పీసీసీ డెలిగేట్ సభ్యులు రాజన్న గూడెం సర్పంచ్ ముంగి శివ మారయ్య , నారమ్మ గూడెం సర్పంచ్ కొండ శ్రీనివాస్ రెడ్డి, బంకాపురం సర్పంచ్ వున్నం శోభ సత్యనారాయణ , నిడమనూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరు సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ , యువ నాయకులు వినయ్ రెడ్డి, రిక్కల సుధాకర్ రెడ్డి, విజయ్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

పోషక ఆహారం లోపంపై జిల్లాలవారిగా నివేదికలు అందించాలని తెలిపారు.దత్తత సంబంధించి కొత్త మార్గదర్శకాల ప్రకారం గృహ సందర్శన నివేదికలు సిద్ధం చేసి వెబ్ సైట్ లో పొందుపర్చాలని అన్నారు.అదేవిదంగా పిల్లలు,వృద్ధులు, వికలాంగుల గృహాలు లేని చోట స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలు పంపాలని అలాగే ఉన్న చోట గృహాలకు మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తేవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి జిల్లాలో అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.వయో వృద్ధుల కేసులు త్వరగా ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించాలని,ట్రాన్సజెండర్లకు ఐడి కార్డులు అందచేయాలని పేర్కొన్నారు.వికలాంగులకు సదరం క్యాంపులు చేపట్టి అర్హులకు సర్టిఫికెట్ లు అందచేయాలని సూచించారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యాబోధనకు ప్రాధాన్యత అలాగే పిల్లలకు నాణ్యమైన పోషక ఆహారం అందాలని అన్నారు.ప్రతి కేంద్రంలో త్రాగునీరుతో పాటు మరుగుదొడ్లు తప్పక వినియోగంలో ఉండాలని అలాగే దత్తత కేసులు, వికలాంగుల రిజర్వేషన్ అమలు,భేటి పడావో బేటీ బచావో కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది విధులు బాధ్యతాయుతంగా నిబద్ధతతో చేపట్టాలని సూచించారు.మహిళా శిశు సంక్షేమ శాఖపై త్వరలో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక,బి డబ్ల్యు ఓ జ్యోతి పద్మ, సి.డి.పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా నుండి ఇసుక, ఒండ్రు మట్టి

# అక్రమ రవాణాను అరికట్టాలి




మొదటి పేజీ తరువాయి...

తహసిల్దార్, ఎంపీడీవో, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఈ బృందంలో ఉంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు, అడిషనల్ కలెక్టర్లతో కమిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా నుండి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా చూడాల్సిన బాధ్యత ఈ బృందాలపై ఉందని కలెక్టర్ అన్నారు. అనుమతించిన ప్రదేశాలలో ఇసుక తవ్వకాలు జరిగే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వం జిల్లాస్థాయిలో చిన్నచిన్న వాగులు ,పెద్ద వాగులలో , అలాగే గుర్తించిన ప్రదేశాలలో మాత్రమే ట్రాక్టర్లలో ఇసుక తరలించేందుకు మాత్రమే అనుమతిస్తుందని, టిప్పర్లలో ఎలాంటి పరిస్థితుల్లో అనుమతించదని, నదులు వద్ద ఇసుక తవ్వకానికి రాష్ట్ర స్థాయిలో అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో "మన ఇసుక వాహనం" ద్వారా అనుమతి తీసుకుని ఇసుకను పొందవచ్చని, ఇసుక అవసరమయ్యేవారు "మన ఇసుక వాహనం" ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు .ఎక్కడైనా ఇసుక ఉందంటే అక్కడ మన ఇసుక వాహనం ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రభుత్వ ఇసుక రీచులు ఉన్నచోట అక్రమ రవాణా అరికట్టేందుకు సీసీ కెమెరాలుతో పాటు, ఇసుక వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలకు సరిపోయినంతగా ఇసుక దొరికే విధంగా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పైన ఉందని, అయినప్పటికీ ఒకవేళ ఇసుక అక్రమ రవాణా జరిగినట్లయితే సంబంధిత బృందాల పైన ,బాధ్యుల పైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని చెరువుల నుండి అక్రమంగా ఒండ్రు మట్టిని తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ అక్రమ ఒండ్రుమట్టి రవాణా సైతం తక్షణమే నిలిపివేయాలని ,లేనట్లయితే అక్రమ ఇసుక రవాణా, ఒండ్రు మట్టి తరలించే వాహనాలను సీజ్ చేసి నేరుగా కోర్టులో అప్పగించడం జరుగుతుందని, ఎలాంటి పెనాల్టీ విధించకుండా కోర్టు ద్వారానే వాటిని విడుదల చేసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల విషయంలో సైతం గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అక్రమంగా ఇసుక రవాణా, వండ్రు మట్టి జరిగే చోట ఎలా అరికట్టాలో ప్రణాళిక రూపొందించుకోవాలని, జిల్లా నుండి ఒక్క వాహనం సైతం అక్రమంగా ఇసుక, ఒండ్రు మట్టితో వెళ్లడానికి వీలులేదని తెలిపారు. ప్రభుత్వ "మన ఇసుక వాహనానికి " సెలవు రోజుల్లో ఎలాంటి అనుమతులు ఇవ్వడం జరగదని, తక్కిన రోజుల్లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక దొరకాలన్నదే తమ తాపత్రయం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా డివిజన్ల వారిగా, మండలాల వారిగా ఇసుక అక్రమ రవాణాకు అవకాశాలు ఉన్నచోట తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవోలు ,తహసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. మన ఇసుక వాహనం ద్వారా అనుమతి తీసుకునేందుకు మండల స్థాయిలో అవగాహనను ఏర్పాటు చేస్తామని, అలాగే మండల స్థాయిలో మన ఇసుక వాహనాన్ని ప్రారంభించాలని ఆయన సూచించారు. ఇకపై జిల్లాలో అక్రమ ఇసుక ,,ఒండ్రు మట్టి,మొరం రవాణాల పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఇసుక, వండ్రు మట్టి అనేవి అభివృద్ధికి చాలా ముఖ్యమైనవని, వీటిని అక్రమ రవాణా చేస్తే అభివృద్ధి ఆగిపోతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి పొందిన వారు మాత్రమే వీటిని తీసుకోవాల్సి ఉంటుందని, అలా కాదని ఎవరైనా అక్రమంగా వీటిని తరించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకి పంపించడం జరుగుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరు చట్ట పరంగా మాత్రమే ఇసుక, ఒండ్రు మట్టి వంటివి పొందాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణా ,ఒండ్రు మట్టి అక్రమ రవాణాలపై పోలీసు అధికారులు పూర్తి కఠినంగా ఉండాలని, జిల్లాలో ఎక్కడ ఇసుక నిల్వలు ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. మండల, డివిజన్ కేంద్రాలలో పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ఎలాంటి పరిస్థితులలో అక్రమ రవాణా జరగకుండా రెవెన్యూ, ఇతర యంత్రంగాలకు సహకరించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నల్గొండ జిల్లా కేంద్రం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, రెవెన్యూ అదనపు కలెక్టర్ జై .శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసిల్దారులు, తదితరులు హాజరయ్యారు.

## అందరికి ఆమోదయోగ్యంగా రైతు భరోసా, రుణమాఫీ పథకాలు



జూన్,25 (ప్రజాజ్యోతి): మంగళవారం నాడు హైదరాబాదు నుండి మంత్రి రాష్ట్ర ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, వ్యవసాయ కమిషన్ కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందనరావు, సైంటిస్టులతో కలిసి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సుల ద్వారా రైతులతో మూఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.రాజపేట మండల కేంద్రం రైతువేదిక, నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి రైతులతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ పథకాలను చేపట్ట బోతున్నందున వాటికి సంబంధించి రైతుల నుండి సలహాలు,సూచనలు స్వీకరించారు.పథకాల అమలుకు,సంబంధించి రైతుల నుండి స్వీకరించిన సలహాలు, సూచనలను ప్రభుత్వానికి మెయిల్ రూపంలో వెంటనే పంపాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సైంటిస్టులు పంటల సాగు పట్ల రైతులు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు విశదీకరించారు. వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రైతు వేదికలలో వారం రోజులలోపు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పా టు చేయడం జరుగు తుందని, రైతాంగానికి సైంటిస్టులతో, వ్యవసాయ అధికారులతో ముఖాముఖి కార్యక్ర మాలు, ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎం.పి.పి.బాలమణి, ఎంపిటిసి, డి.రాజు,యాదగి రిగట్టు డివి జన్ ఆత్మ చైర్మన్ వెంకటరెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఉద్యానవన అధికారి సైదులు, ఎ.డి.పద్మావతి, ఎం.ఎ.ఓ. మాధవి తదితరులు ఉన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

**చట్టంపై అవగాహనా సదస్సు**

**ఆదనవు కలెక్టర్ బి.ఎస్.లత**




సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 25(ప్రజాజ్యోతి):మంగళవారం కలెక్టరేట్ సమావేశందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి 100 రోజులు స్పెషల్ అవేర్నస్ క్యాంపైన్ లో భాగంగా నేడు పి సి పి ఎన్ డి టి అలాగే ఎంపీపీ చట్టంపై అవగాహనా కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కలిసి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని అన్నారు.గర్భిణులకు స్కానింగ్ అనేది బిడ్డ ఎదుగుదల తెలుసుకోడానికే తప్ప కడుపులో బిడ్డ జెండర్ తెలిపేందుకు కాదని అలా తెలుసుకొని ఆడపిల్ల అని తెలిస్తే గర్భంలోనే ఆడపిల్లని చంపేయడం నేరమని అన్నారు.ఈ సృష్టి ఏర్పాటులో మహిళా యొక్క ప్రాముఖ్యత తెలియచేస్తూ నేటి సమాజంలో మహిళల ప్రాధాన్యత గురుంచి వివరిస్తూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన అంగన్వాడీ,మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్స్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలకు పి సి పి ఎన్ డి టి,ఎంపీపీ చట్టం యొక్క తీవ్రత గ్రామాలలో అందరికి తెలియచేసేలా అవగాహన కార్యక్రమాలు,చర్యలు తీసుకోవాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో డా.జయ ప్రోగ్రాం ఆఫీసర్,అంజయ్య మీడియా ఆఫీసర్ లు రిసార్స్ పర్సన్స్ గా పి సి పి ఎన్ డి టి,ఎంపీపీ చట్టాల గురించి తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ లు,ఏ ఎన్ ఎం ఎన్ లు,సఖి,అంగన్వాడీ కార్యకర్తలు,ఆశాలు మరియు సంకల్ప - మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# సాఫీగా మండల సర్వసభ్య సమావేశం

## పలు సమస్యలపై చర్చ




కొండమల్లేపల్లి, జూన్ 25, ప్రజాజ్యోతి: ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలైన అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. పలు అంశాలపై చర్చ నడిసింది. మంగళవారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

### వ్యవసాయ శాఖ

వ్యవసాయ శాఖపై చర్చలో మండల వ్యవసాయ అధికారి వెంకన్న మాట్లాడుతూ రైతు భరోసా పథకంపై త్వరలోనే ప్రభుత్వం విధి విధానాలను ప్రభుత్వంఇవ్వనుందని,రైతులకు వ్యవసాయ పంటలకు ఫసల్ బీమా యోజన పథకం కింద బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వీటిపై త్వరలోనే విధివిధానాలు రానున్నాయని తెలిపారు.

### మిషన్ భగీరథ శాఖ

మిషన్ భగీరథ శాఖ పై చర్చలో హర్య తండాలో వాటర్ సమస్య తీర్చాలని పెండ్లిపాకల ఎంపీటీసీ రజిత మిషన్ భగీరథ ఏఈ మాల్యాద్రిని కోరారు.

ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కొండ మల్లేపల్లిలోని వినాయక్ నగర్లో ఉన్న వాటర్ ట్యాంక్ కు పైప్ లైన్ పనులను త్వరగా చేయాలని తెలిపారు.

### పంచాయతీరాజ్ శాఖ

పంచాయతీరాజ్ శాఖ చర్చలో చెన్నారం ఎంపిటిసి రామవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ చెన్నారం సబ్ సెంటర్ పనులు ఎప్పుడు మొదలు అవుతాయని అడిగారు. ఏఈ ధర్మేంద్ర మాట్లాడుతూ ఇప్పటికే కాంట్రాక్టర్ కు రెండు నోటీసు ఇచ్చామని, ఇంకో నోటీసు ఇచ్చిన తర్వాత కూడా స్పందించకపోతే నూతన టెండర్ పిలుస్తామని తెలిపారు.

### ఐసిడిఎస్ ప్రాజెక్టు

ఐసిడిఎస్ ప్రాజెక్టు కొండమల్లేపల్లి పై చర్చలో పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయల పోస్టులను నింపాడానికి కృషి చేయాలని వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అధికారులను కోరారు.

### విద్యాశాఖ

విద్యాశాఖపై చర్చలో ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం ,గుడ్లను పెట్టేటట్టు చూడాలని ఆదేశాలు ఇచ్చారు.

### రహదారులు మరియు భవనాల శాఖ

రహదారులు మరియు భవనాల శాఖ పై చర్చలో కొత్తబాయి రోడ్డు పనులు అయ్యేటట్టు చూడాలని అధికారులను కోరారు. అలాగే ఇతర శాఖలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికి అందుబాటులో అధికారులు వుండాలని,సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసునూరి సరసత్వమ్మ, ఎంపీడీవో రామ్ రెడ్డి,వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ లు రామావత్ జగన్ నాయక్ ,రామవత్ రాణి రాజు నాయక్, సుమలత భాస్కర్ ,రజిత నాయక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలి

## మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ



హుజూర్ నగర్ జూన్ 25(ప్రజా జ్యోతి): ప్రజా పాలన దరఖాస్తుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి మంగళవారం డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను వార్డుల వారీగా స్వీకరించి దరఖాస్తులలో నమోదు చేసిన తప్పులను సరి చేసుకోవటానికి మొదటిసారి రెండవసారి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవకాశం కల్పించింది. కానీ వివిధ కారణాల వలన చాలామంది పేదలు ప్రభుత్వ ఉచిత పథకాలకు అర్హులు కాక జీరో కరెంటు బిల్లు రాక గ్యాస్ రాయితీ అందక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రతిరోజు తిరుగుతున్నారు. మరల దరఖాస్తులు చేసుకుంటున్నారు. అలాగే ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న పేదలకు నేటి వరకు ప్రభుత్వ కార్యాలయాల నుండి ఓటిపి కూడా రాలేదని ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్లో ఓకే అయిన వాటికి ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో తప్పుగా నమోదైన వాటిని సరిచేసుకునే అవకాశం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వితంతు వృద్ధాప్య దివ్యాంగుల పెన్షన్లకు దరఖాస్తులు చేసి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు అట్టి దరఖాస్తులను ఆన్లైన్ చేయకపోవడం వలన నేటి వరకు కూడా వారికి పెన్షన్లు మంజూరు కాలేదని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోలపుడి యోహాన్ గొట్టేముక్కల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని పరిశీలించిన కలెక్టర్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు స్థల పరిశీలన



చిలుకూరు మండల పరిధిలోని సీతారాంపురం గుట్టలోని ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

చిలుకూరు జూన్ 25 (ప్రజా జ్యోతి): నియోజకవర్గముకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కు సంబంధించి కావాల్సిన స్థల పరిశీలన కోసం మంగళవారం చిలుకూరు మండల పరిధిలోని సీతారాంపురం గుట్టలో గల ప్రభుత్వ స్థలంను కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గుట్టలో స్థలం కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కు 20 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు గుట్టలో భూమి అనుకూలంగా ఉంటుందా లేదా అని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యనారాయణ, తహసిల్దార్ ధ్రువ కుమార్, ఆర్ఐ మంత్రి ప్రగడ సీతారామచంద్రరావు, సర్వేయర్లు కనకారావు, నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

## జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్



అడవిదేవులపల్లి(మిర్యాలగూడ), జూన్ 25, (ప్రజాజ్యోతి): రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల యాజమాన్యం పై కేసులు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ షాపులను ఆకస్మిక తనిఖీ నిర్వహించి స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలలో ఫర్టిలైజర్ షాపు డీలర్లంతా మండల వ్యవసాయ శాఖ అధికారులు చెప్పినట్టు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అలాగే రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాలు నకిలీ పురుగుమందులు విక్రయిస్తే పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకే మీ ప్రాంతానికి అనువైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, ఏ ఈ ఓ లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైల్వే గెస్ట్ హౌస్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



మిర్యాలగూడ, జూన్ 25, (ప్రజాజ్యోతి) : మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే గెస్ట్ హౌస్ సమీపంలో మంగళవారం గుర్తుతెలియని మృత దేహం లభ్యమైనట్లు రూరల్ ఎస్సై కె నరేష్ కుమార్ తెలిపారు. మృతిని వయసు సుమారు 50 నుండి 55 సంవత్సరాల మధ్య ఉంటుందని, మృతిని ఒంటిపై నలుపు రంగు షార్ట్ నెక్కర్, బ్రౌన్ కలర్ గీతల చొక్కా ధరించి ఉన్నాడని తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు కొంతకాలంగా రైల్వే స్టేషన్ పరిసరాలలో భిక్షాటన చేస్తూ ఉండేవాడని, రైల్వే గెస్ట్ హౌస్ సమీపంలో ఖాళీ ప్రాంతంలో నిద్ర పోతూ ఆహారం లేకగానీ, వడదెబ్బకు గురై కానీ చనిపోయి ఉంటాడని అంచనా వేస్తున్నారు. శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు మృతిని వివరాలను మిర్యాలగూడ రూరల్ పోలీసులకు అందజేయాలని కోరారు. రైల్వే ఓ ఆర్ హెచ్ కేర్ టేకర్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐకే నరేష్ కుమార్ తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**ఎస్ఎఫ్ఐ**

మిర్యాలగూడ,జూన్ 25,( ప్రజా జ్యోతి ): ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు సకాలంలో అందించడం లో, మౌలిక సదుపాయాలు కల్పించడం లో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి,వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష్య,కార్యదర్శులు జగన్, సైదా నాయక్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్న కూడా ఇప్పటికీ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలు గానీ, నోట్ పుస్తకాలు గానీ ఇవ్వకపోవడం పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరిపడా మౌలిక వసతులు వాటర్ సౌకర్యం,బాత్రూమ్స్, ప్లే గ్రౌండ్స్ అందించకపోవడం బాధాకరమన్నారు. విద్యాధికారులుప్రైవేట్ పాఠశాలలో విచ్చలవిడిగా ఫీజుల వసూలు అరికట్టడంలో విఫలమై



తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అదిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి సుమాన్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, సిపాయి, అఫ్రోజ్, సాయి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు

**డీఈవో బొల్లారం బిక్షపతి**

హాలియా,జూన్25(ప్రజా జ్యోతి) : ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని డీఈవో బొల్లారం బిక్షపతి అన్నారు. మంగళవారం అనుముల మండల పరిధిలోని మారేపల్లి,పులిమామిడి ఉన్నత ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరై చేపడుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి విద్యార్థులు చేత అభ్యసనం చేయించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన,రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని చూపించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంట ప్రధానోపాధ్యాయులు శ్రీను, జితేందర్ రెడ్డి,నరసింహ చారి, సునీత తదితరులు పాల్గొన్నారు.



## ఉస్తేల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఉస్తెల నారాయణరెడ్డి**



చింతలపాలెం జూన్ 25 (ప్రజా జ్యోతి) :- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మల్లారెడ్డిగూడెం ప్రాంత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఉస్తెల వీరారెడ్డి గారి ఆరవ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం (సిపిఐ కార్యాలయంలో) మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీరారెడ్డి విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ వీరారెడ్డి చింతలపాలెం మండల కేంద్రంలో అనేక పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచారని అన్నారు. దళితులకు ఇంటి స్థలాలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నిత్యం ప్రజల కోసం పాటుపడ్డ వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రస్తుతం ఉన్న యువత వీరా రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గళాలుగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చింతలపాలెం, మేళ్లచెరువు మండల కార్యదర్శులు చింతిరాల రవి, సారెడ్డి పాపిరెడ్డి, అమీర్ సాబ్, ఉపతల కోటమ్మ, గ్రామ కార్యదర్శి దొంగల అంకరాజు, చిత్తలూరి వీరబాబు, అబ్దుల్ భాష, గోనే అంకయ్య, జియాలుద్దీన్, భీమిశెట్టి పద్మ, సత్యనారాయణ, తాళ్ళూరి సత్యం సురేందర్, రామయ్య, చింతల కృష్ణ, కోటిరెడ్డి, ధనంజిరెడ్డి చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు ఎండీ ఫరీద్



మోతె జూన్ 25( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో మోతె మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ ఫరీద్ క్యూ న్యూస్ అధినేత,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసి సాలువ తో సత్కరించి పుష్ప గుచ్ఛాము ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువజన సమస్యలపై డివైయఫ్ఐ రాష్ట్ర వ్యాప్త సర్వే

**జిల్లా అధ్యక్షుదు రవినాయక్**

మిర్యాలగూడ, జూన్ 25, ( ప్రజా జ్యోతి ) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజనుల సమస్యలపై డివైయఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామాలలో, పట్టణాలలో, బస్తీలో సర్వేలలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలం తకేళ్లపహాడ్, తడకమళ్ళ, ఉట్లపల్లి గ్రామాలలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యువతి,యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డివైయఫ్ఐ కార్యకర్తలు అధ్యయనం చేసి సర్వే నిర్వహించి, సర్వేలలో వచ్చిన సమస్యలపై పోరాటల రూపకల్పన చేసేందుకు రాష్ట్ర కమిటీ కార్యాచరణ తీసుకుందని ఆయన తెలిపారు. అలాగే నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఆయన అన్నారు. దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాడడం సరికాదన్నారు. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ఎందుకుపేపర్లు కేజీలవుతాయని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. సర్వేలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. డ్రగ్స్ మాఫీయ నిర్మూలనకై విద్యార్థులను, యువకులను చైతన్య వంతం చేస్తూ జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గీత సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, నాయకులు చౌగాని వెంకన్న, నాగయ్య, రాంబాబు, శేఖర్, నగేష్, కోటి, శంకర్ పాల్గొన్నారు.



## ఓనమాలు నేర్చిన పాఠశాల రుణం తీర్చుకునేందుకు... విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, స్టేషనరీ అందజేసిన ఇంజనీర్ శివలింగం




మిర్యాలగూడ, జూన్ 25,( ప్రజా జ్యోతి ) : సొంతఊరు... ఓనమాలు నేర్చుకున్న పాఠశాల రుణం తీర్చుకునేందుకు... పేద విద్యార్థులను ఆదుకునేందుకు.. స్నేహితులతో కలిసి పుస్తకాలు పెన్నులు తదితర స్టేషనరీ అందజేసి అందరికీ ఆదర్శప్రాయుడయ్యాడు ఇంజనీర్ తేజావత్ శివలింగం. మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన శివలింగం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఓనమాలు నేర్చుకొని ఆపై ఉన్నత చదువులు చదివి ఎలక్ట్రికల్ ఇంజనీరుగా సౌదీ అరేబియాలో పనిచేస్తున్నాడు. సొంత ఊరి పై పాఠశాలపై అభిమానంతో సౌదీలో పనిచేస్తున్న స్నేహితులు మహేష్ రెడ్డి, బానోత్ కిషన్, రోమేష్, నరేష్వా, పాత్రుడు, హైదరాబాద్ లో ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న మరికొందరి స్నేహితుల సహకారంతో గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు స్కేలు తదితర స్టేషనరీ సామాన్లను ఉచితంగా అందజేశారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కోసం మరి కొన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజావత్ సైదా, మాజీ సర్పంచ్ బానావత్ కాంతి, హనుమ నాయక్,తారా సింగ్, ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలకు నాలుగో నోటీసు

**మళ్లీ మూడు రోజులు వ్యవధి**
**అంజని సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ కట్టడాలపై ప్రజావాణిలో ఫిర్యాదు**
**ఫ్యాక్టరీ కు జిల్లా అధికారుల అండదండలు..?**
**రంగంలోకి కొత్త పైరవి దారులు?**
**బందోబస్తు అందించలేం మూడు రోజులు గడువు కావాలి పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఫోన్**




చింతలపాలెం జూన్ 25 ( ప్రజా జ్యోతి) :- మండల కేంద్రంలో గల అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ కట్టడాల పై చింతలపాలెం గ్రామ పంచాయతీ నాలుగో నోటీసు జారీ చేసింది. నెల రోజులుగా చింతలపాలెం గ్రామపంచాయతీ నుంచి మూడు నోటీసులు ఇచ్చినా, కొంతమంది జిల్లా అధికారుల అండదండలతో నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన పంచాయితీ అధికారులను బెదిరించినట్లు సమాచారం. గత నోటీసులకు అంజనీ ఫ్యాక్టరీ నుండి స్పందన లేకపోవడంతో అక్రమంగా నిర్మించిన లేబర్ కాలని కూల్చడానికి బందోబస్తు కావాలని చింతలపాలెం ఎస్ఐ కి గ్రామ పంచాయతీ అధికారులు రెండు రోజుల క్రితమే లిఖిత పూర్వకంగా సమాచారం ఇచ్చారు. అయితే కొంతమంది ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఫ్యాక్టరీ యాజమాన్యానికి మరికొంత సమయం ఇద్దాం అని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. అదే సామాన్యులకైతే ఇలాగే ఉంటుందా? అక్రమంగా భవనాలు నిర్మించి గ్రామపంచాయతీ కి పన్ను కట్టాల్సింది పోయి ఏకంగా గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులను బెదిరించడం, తమ శాఖ అధికారులను బెదిరిస్తున్నా జిల్లా అధికారులు ఫ్యాక్టరీ యాజమాన్యం ను వెనుకేసుకురావడం చూస్తుంటే తెర వెనుక యంత్రాంగం నడిపారని అర్థమవుతుంది. కాగా అక్రమ కట్టడాలు కూల్చివేతకు పోలీసు ఉన్నత అధికారులు మూడు రోజులు సమయం కోరారు అని తెలుస్తుంది. కాగా నాలుగో నోటీసులో బందోబస్తుగా సీఐ ని చేర్చారు. సోమవారం జరిగిన సూర్యాపేట లో జరిగిన ప్రజావాణిలో అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేయటం, పూర్తి ఎంక్వయిరీ కొరకు ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ డిపిఓ కు రాయడం జరిగిందని, మా గ్రామానికి రావలసిన నిధులు మాకు వచ్చేంతవరకు పోరాటం ఆపమని చింతలపాలెం యువకులు తేల్చి చెప్పారు.

## మందనపల్లి మదర్ డైరీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు

**గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అభినందిస్తున్న చైర్మన్, పాలకవర్గ సభ్యులు**



ఆలేరు, జూన్ 25, (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం మదనపల్లి మదర్ డైరీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సోకం వెంకటేష్, ఐల స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఎన్నికలలో వారు ఘన విజయం సాధించడం పట్ల వర్షం వ్యక్తం చేస్తూ చైర్మన్ నోముల వెంకటేష్ వారిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా గెలుపొందిన వెంకటేష్, స్వాతి లు మాట్లాడుతూ తమ విజయానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇది ముమ్మాటికి రైతుల ఘనవిజయమని, పాడి రైతులకు న్యాయం న్యాయం చేస్తామని అన్నారు. పాడి రైతులు మార్పు కోరుకున్నారని నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడంలో పాడి రైతులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని మాజీ చైర్మన్ కడకంచి కృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీపీ నిధులతో మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్**

గరిడేపల్లి జూన్ 25(ప్రజా జ్యోతి): ఎంపీపీ నిధులతో మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో పన్నెండు సంవత్సరాల నుంచి పాడుపడిపోయిన బావి



మరియు చెట్లను స్థానిక ఎమ్మెల్యే పౌరసరపరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీపీ సుజాత శ్రీనివాస్ గౌడ్ తమ నిధులతో పాడుబడిన భావిని పూడ్చి చెట్లను తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డిపల్లి గ్రామంలో మోడల్ స్కూల్ ప్రారంభించి 12 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు పూర్తి స్థాయిలో సిబ్బంది మరియు అభివృద్ధి లేకపోవడం ఎంతో ఇబ్బందికరంగా ఉందని పిల్లలు ఆటలాడుకునే సమయంలో క్రీడా వస్తువులు ఆ బావిలో పడిపోవడం వలన పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఎంపీపీకి తెలియజేయడంతో వారి నిధులతో ఈ పనులు చేయడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంబి రికార్డు లేకుండా అడ్వాన్సులు చెల్లింపులు

**ఆంతర్యమేంటని నిలదీత ఎంబి లేకుండా అడ్వాన్సులు ఎలా చెల్లిస్తారు**

మోతె జూన్ 25 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అమ్మ ఆదర్శ పాఠశాలలు చేపడుతున్న పనులను ఎంపీ రికార్డులు చేయకుండా 10 లక్షల పైబడి అడ్వాన్స్ చెల్లించడంలో అర్థమేదని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక మండల ఇన్చార్జ్ ఎంపీడీవో హరి సింగ్ నాయక్,హైబీఏఈ లింగయ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అమ్మ ఆదర్శ పాఠశాల పనితీరుపై ఆకస్మికంగా సూర్యాపేట జిల్లా మోతే మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించడానికి వచ్చారు.మండల మొత్తంలో 24 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపికైనవి ఈ పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం,ప్రహరీలు, విద్యుత్ సౌకర్యం,పనులకు ఒక్కో పాఠశాలకు సుమారు ఒక లక్ష పైబడి నిధులు మంజూరైనవి వీటి పనులను వేసవి సెలవులకు ముందే ప్రారంభించి సుమారు మూడు నెలలు పైబడి కావస్తున్న నేటి వరకు పూర్తి కాకపోవడమేంటని అధికారులపై మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు.చేసిన పనులకు సంబంధించిన రికార్డులను నేటి వరకు పది రూపాయలకు కూడా ఎంబి రికార్డు చేయలేదు. అయినప్పటికీ ఏఈ లింగయ్య పాఠశాలల్లో పనులను చేయాలంటే అడ్వాన్సులు మొత్తం చెల్లించాలని సిపార చేయడంతో ఆయా పాఠశాలల్లో చేపడుతున్న పనులను పరిశీలించకుండానే ఎంపీడీవో అడ్వాన్స్ చెక్కులను విడుదల చేశారు.చెల్లింపులపై పూర్తిస్థాయి పండుగ వివరాలను మూడు రోజులు ఎంపీ రికార్డులను కార్యాలను అందజేయాలి రికార్డులు నమోదులో ఏ విధమైన అక్రమాలు జరిగిన ఇరువురుపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు.కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

**త్రాగునీటి నల్లాలను ప్రారంభించిన నాంపల్లి జడ్పిటిసి**
**నేషనల్ మెరిట్ స్కాలర్షిప్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**
**నగదు, మెరిట్ సర్టిఫికెట్ల అందజేత**



నాంపల్లి,జూన్,26(ప్రజాజ్యోతి):మండలంలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో బాలబాలికల కోసం ప్రధానమంత్రి నిధులతో ఏర్పాటు చేసిన నూతన తాగు నీటి నల్లాలను నాంపల్లి జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల జరిగిన నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ లో ప్రతిభ కనపరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు చారణ్య, విఘ్నేశ్వరి, కావ్య, సామియ లను అభినందించి ఒక్కోక్క విద్యార్థికి రూ.5 వేల చొప్పున నగదును బహుకరించారు. అనంతరం మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో అతిత్వరగా ఆదర్శ పాఠశాలలో సమావేశ స్టేజ్ ను, వంట గది , డైనింగ్ హాల్ ను, పాఠశాల ఆవరణలో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ప్రిన్సిపల్ కవిత పాఠశాలలో నూతంగా చేపట్టిన పలు అభివృది పనులను జడ్పిటిసి కి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, జగన్మోహన్ రెడ్డి,రావూఫ్ మియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సుశీల కుటుంబానికి చైర్మన్ బియ్యం అందజేత

**బియ్యం అందజేస్తున్న వస్పరి యువసేన సభ్యులు**

ఆలేరు, జూన్ 25, (ప్రజాజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన సుంకరి సుశీల కుటుంబానికి ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య సానుభూతి వ్యక్తం చేశారు. ఆలేరు పట్టణం 12వ వార్డు శ్రీరామ్ నగర్‌కు చెందిన సుంకరి సుశీల కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా విషయము తెలుసుకున్న మున్సిపల్ శంకరయ్య తమ వస్పరి ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యం సుశీల కుటుంబ సభ్యులకు వస్పరి యువసేన సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వస్పరి యువసేన అధ్యక్షుడు ఎండి గోరిమియా, సభ్యులు కోడిమెల ఎలేందర్, చిమ్మి శ్రీకాంత్, చిమ్మి అఖిల్, పత్తి శివమణి తదితలు పాల్గొన్నారు.

## బోరు బండి పై నుండి కింద పడి... వలస కార్మికుడు మృతి



మిర్యాలగూడ, జూన్ 25,( ప్రజా జ్యోతి ) : బోర్ వెల్ రిగ్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో వలస కార్మికుడు బోటిరాం భాగల్ (22)మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులో చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ కె.నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చత్తీస్ ఘడ్ రాష్ట్రం, బస్తర్ జిల్లా,జాంగూడ గ్రామానికి చెందిన మృతుడు బోటిరాం బాగల్ తన అన్న భువనేశ్వర్ భాగల్ తో కలిసి మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి లో వుంటూ బోర్ వెల్ రిగ్గు పై పనిచేస్తున్నారు. సోమవారం కొత్తగూడెం శివారులో బోరు వేసేందుకు బోర్వెల్ రిగ్గు వాహనంపై భాగంలో కూర్చుని వెళు తుండగా, వాహనం డ్రైవర్ భాషాపాక శంకరయ్య వాహనాన్ని అజాగ్రత్తతో, నిర్లక్ష్యంగా నడపడంతో వాహనం భారీ కుదుపులకు గురి కావడంతో బోటీరాం భాగల్ కింద పడిపోయాడని, అదే సమయంలో కోసిన చెక్క మొద్దులు ఉండటంతో వాటిపై పడి తలకు తీవ్ర గాయాలైన బోటీరాం అక్కడికక్కడే చనిపోయాడని తెలిపారు. మృతిని అన్న భువనేశ్వర్ బాగల్ ఫిర్యాదు మేరకు వాహనం డ్రైవర్ శంకరయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## పేద విద్యార్థులకు అండగా ఆసరా

**ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ**

నార్కట్ పల్లి జూన్ 25( ప్రజా జ్యోతి) మండల కేంద్రానికి చెందిన పేద విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో నిరుపేద విద్యార్థులకు నోట్ పుస్తకాలను మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ మాట్లాడుతూ ఎంతో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ప్రోత్సహం లేక వెనుకబడి పోతున్నారని,అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సంస్థ సభ్యులు గడగోజు ఎల్లాచారి, లింగస్వామి,రాజు,నర్సింహ్మా, వారి తల్లిండ్రులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి వార్తకు స్పందన

మోతె జూన్ 25 (ప్రజాజ్యోతి): అసలే వర్షాకాలం ఆపై అనారోగ్య సమస్యలతో బాధపడతారన్న సంగతి విధితమే. వర్షాకాలం వచ్చిందంటే దోమలు స్వైర విహారం పెరుగుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు


ప్రజాజ్యోతి
24 Jun 2024 - Page 1
అధికారుల నిర్లక్ష్యంతో
పడకేసిన పారిశుద్ధ్యం
అధికారులు దోమల వైపా? ప్రజల వైపా?
నెలల తరబడి దోమల మందే కరువాయె..
ఎంత చెప్పినా పట్టించుకునే నాధుడే లేడు..
పేరుకే ప్రత్యేక అధికారులు....





.ఇదిలా ఉండగా మోతె మండల పరిధిలోని బుర్కాచర్ల ఆవాస గ్రామమైన మేకలపాడు తండాలో సోమవారం సంచికలో 'అధికారుల నిర్లక్ష్యంతో పడకేసిన పారిశుద్ధ్యం 'అనే కథనం ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురించడంతో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సైడ్ కాలవను శుభ్రం చేయించి పొక్లెయిన్ తో కొంత మేరకు కాలువను త్రవ్వించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సమస్యను గుర్తించి సాలవు చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు సామాజిక కథనాలను వెతికితీసిన ప్రజా జ్యోతి దినపత్రికకు ప్రజలు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

# దోమలతో సాహసం చేస్తున్న జిపి సిబ్బంది

**నెలల తరబడి జీతాలు లేవు**
**పస్తులతో పారిశుద్ధ కార్మికుల కుటుంబాలు**
**లబోదిబోమని విలపిస్తున్న**
**పట్టించుకోని అధికారులు**






నడిగూడెం జూన్ 25( ప్రజాజ్యోతి ): తెల్లారి లేచింది మొదలు గ్రామ పంచాయతీ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమను ధార పోస్తూ ప్రజా సేవే లక్ష్యంగా దుర్వాసన సైతం ఊపిరిగా మార్చుకొని మురికి కాలువలోని చెత్తను మసులుకుంటూ ప్రజా ఆరోగ్యమే తమకు ముఖ్యమంటూ దోమలతో ఈగలతో సాహసం చేస్తున్న గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మిక సిబ్బంది బాధలు వర్ణించడం గమనార్హం.ఇదిలా ఉండగా నడిగూడెం మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు గ్రామాలను పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచడం కోసం తమ ఆరోగ్యం సైతం లెక్కచేయకుండా వాడవాడల పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని మురికి వ్యర్థాలను రోజు వారిగా శుభ్రం చేస్తూ గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు మంచినీటి, విద్యుత్ సరఫరా,అందిస్తూ గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇంటి పన్ను బిల్లులు వసూలు చేస్తూ సేవలందిస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ తమ కుటుంబాలు పస్తులతో కాలం వెళ్లదీస్తున్నారు.నిత్యం ప్రజల జీవితాల మాదిరిగానే భావిస్తూ ఉప్పిడి ఉపాసాలతో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుల బతుకులు కడదనీయంగా తయారయ్యాయి. గ్రామాల్లోకి అధికారులు,రాజకీయ నాయకులు, వస్తున్నారంటే అప్రమత్తం కావాల్సిందే. ఎక్కడెక్కడి దారులన్నీ పరిశుభ్రంగా ఉంచాల్సిందే. ఇకనుంచి అయినా గ్రామ పంచాయతీ సిబ్బందిని మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగాలను పర్మినెంట్ చేసి నెలసరి జీతాలు వచ్చే విధంగా చూడాలని సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

# నకిలీ బంగారం పెట్టి నగదు పొందిన కేటుగాళ్లు అరెస్ట్



హుజూర్ నగర్ జూన్ 25 (ప్రజా జ్యోతి): బ్యాంకులో నకిలీ బంగారం పెట్టి నగదు పొందిన కేటుగాళ్ల ను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లో కెళ్తే నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలో గల బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ నందు నకిలీ బంగారం పెట్టి 53 లక్షల 89 వేల రూపాయలను బ్యాంకు నుండి పొందారు. బ్యాంకులో పెట్టిన బంగారం అసలు కాదు నకిలీ అని తెలుసుకొని బ్యాంక్ మేనేజర్ మెడబోయిన శ్రీకాంత్ పిర్యాదు మేరకు గరిడేపల్లి ఎస్ ఐ కేసు నమోదు చేయగా సీఐ పరిశోధన చేసి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ సిఐ చారమంద రాజు మాట్లాడుతూ నేరేడుచర్ల మండలం వైకుంత పురం కు చెందిన కేశవరపు రాజేష్ గోల్డ్ వర్క్ నేర్చుకొని తదుపరి మిర్యాలగూడ లో రాజేష్ గోల్డ్ వర్క్స్ అని షాప్ పెట్టి తరువాత నష్టాలు రావడంతో అతని అప్పులు తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి, నెల్లూరు ల నుండి నకిలీ బంగారు కట్టు (గొలుసు) తయారు చేయించి ఎవరికి అనుమానం రాకుండా ఆ బంగారం పై హాల్ మార్క్ (కేడీయం)916 ముద్ర వేయించి గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా లో పని చేసే బ్యాంక్ అప్రయిజర్ జిల్లేపల్లి నరేందర్, రాజేష్ లకు పాత పరిచయాలు ఉండడంతో తాను తీసుకొచ్చే బంగారాన్ని నిజమైనదిగా దృవీకరించాలని అలా ధ్రువీకరించడంతో తనకి మేనేజర్ లోన్ మంజూరు చేస్తాడని ఆ లోన్ లో కొంత అప్రైజర్ అయిన నరేందర్ కి ఇస్తానని మాట చెప్పడంతో బ్యాంక్ లో గోల్డ్ అప్రయిజర్ నరేందర్ ఒప్పుకున్నాడు. అప్పటి నుండి రాజేష్ తన పేరు మీద, అతని భార్య వర్షిత, అతని చుట్టాలు కొమెరపూడి వెంకట చారి, కణితి సాయిరాం, అతని స్నేహితులు యర్రగొర్ల పరశురాములు, దోనేటి ముఖేష్, మోతుకూరి సూర్య ల చేత నకిలీ బంగారం పెట్టించి బ్యాంక్ లో లోను పొందాడు. విషయం తెలుసుకున్న బ్యాంకు సిబ్బంది రాజేష్ పెట్టిన బంగారం అంతా నకిలీ అని గుర్తించి వెంటనే పోలీస్ సిబ్బందికి ఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది నమ్మదగిన సమాచారంతో వారిని అందరిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని

## రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ



భువనగిరి,జూన్ 25 (ప్రజాజ్యోతి): మంగళవారం నాడు రాష్ట్ర కమిషనర్ అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్రస్థాయి ఉన్నతా ధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి కార్యా చరణపై ప్రణాళిక రూపొందిం చడం జరిగిందని,చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత,అంశాలు నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేయడం జరిగిందని అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రతి అంగన్ వాడి కేంద్రంలో ప్లేమ్యాట్ ఏర్పాటు చేయాలని,పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని,అంగన్ వాడి కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ అవసరమైన పనులు చేపట్టాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పోషక లోపం గల పిల్లలను గుర్తించాలని,అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గమనించాలని,అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు.గ్రామాలలో, పట్టణాలలో ఉన్న ఒకటి నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని, అంగన్ వాడి కేంద్రాలలో,ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లలలో ఉన్న ఎదుగుదల,మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా,చర్యలు తీసుకోవాలని అన్నారు.వృద్ధుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించి నట్లయితే,వారికి అందాల్సిన కనీస అవస రాలతో పాటు జీవించే హక్కును కాల రాయడం,దుర్భాష లాడడం భౌతిక హింస,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా మహిళా,శిశు,వృద్ధులు దివ్యాంగ సంక్షేమ అధికారి కృష్ణవేణి,సిడిపిఓ లు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి కింద పడడంతో తీవ్రగాయాలతో వ్యక్తి మృతి



మిర్యాలగూడ, జూన్ 25, (ప్రజాజ్యోతి): బైకు అదుపుతప్పి క్రింద పడటంతో తీవ్ర గాయాల పాలై వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం జప్తి వీరప్ప గూడెం గ్రామ శివారులో చోటుచేసుకుంది.రూరల్ ఎస్సై కె. నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జప్తి వీరప్పగూడ గ్రామంలో వంటల మేస్త్రీగా పనిచేస్తున్న పెయ్యాల శ్రీను (49) మిర్యాలగూడలో వంట చేసేందుకు తన బైక్ పై బయలుదేరి వెళ్తుండగా గ్రామ శివారులో అకస్మాత్తుగా గేదెలు అడ్డురావడంతో వాటిని తప్పించే క్రమంలో బైకు అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలైనాయని సమాచారం తెలుసుకున్న బంధువులు చికిత్స నిమిత్తం నల్గొండ ఏరియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య లలిత, ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. మృతుని భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.



# కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కమిటీ ఎన్నిక

### నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు

ఆలేరు, జూన్ 25,(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ సభ్యులు ఎన్నిక జరిగింది. బుధవారం జిల్లా కేంద్రంలో ఆ ఫోరం జిల్లా అధ్యక్షుడు గాడిపెల్లి పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన పోరం కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మూడవత్ అశోక్ నాయక్, పెంటపాడు బాలరాజు, గుండు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆలేరు పట్టణానికి చెందిన పులిపలుపుల మహేష్, జాయింట్ కార్యదర్శిగా మూర్తి గళ్ళ శివకృష్ణ, మొరిగాడి సిద్ధులు, కోశాధికారిగా మొగిలి పాక బాలకిషన్, జిల్లా లీగల్ అడ్వైజర్ గా పెంట రమేష్ లు ఎన్నికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను కాపాడడానికి నిజాయితీగా పనిచేస్తామని, అవినీతికి పాల్పడే వారిని వినియోగదారుల చట్టం ద్వారా పనిచేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులను ఆయన ఘనంగా శాలువాతో సన్మానించారు.

# ఎమ్మెల్యే పల్లాను కలిసిన వర్ర వెంకట్ రెడ్డి



హాలియా,జూన్25(ప్రజా జ్యోతి) : జనగాం బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల విదేశీ పర్యటన ముగించుకొని దిగ్విజయంగా స్వదేశానికి వచ్చిన సందర్భంగా మంగళవారం హాలియా మున్సిపల్ కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి దంపతులు హైదరాబాద్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఆదరిస్తారని నమ్మితే నట్టేట ముంచిన కన్న కూతురు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 25 (ప్రజాజ్యోతి): వృద్ధాప్యంలో ఉన్న తమ బాగోగులు చూసుకుంటామని నమ్మించి తమ భూమిని,బ్యాంకులో దాచిన సొమ్మును స్వాహా చేసి,తమని నడి రోడ్డు పై వదిలేశారని తమకు న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టర్ ని వేడుకుంటున్నారో వృద్ధ దంపతులు.వివరాల్లోకి వెళితే మద్దిరాల మండల కేంద్రానికి చెందిన గురువొజు గోపయ్య దంపతులకు ఇద్దరు కుమారులు,ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు.ఇద్దరు కూతుళ్ళకు వివాహం కాగా చిన్న కుమారుడు ఇటీవలే మృతి చెందాడు.వారి పేరు మీద ఎకరం 12 గుంటల పొలం ఉండగా,బ్యాంకులో లక్ష రూపాయలు డిపాజిట్ చేసి ఉంచి వారి సంరక్షణ చూస్తున్నాడు.కొద్దీ రోజులు సంరక్షణ చూసుకుంటానని చెప్పి నమ్మించి చిన్న కూతురు కట్టకోజు పద్మ మనవడు నాగరాజు గ్రామం మండలం మద్దిరాల తమ ఇంటికి తీసుకెళ్ళింది తమకు తెలియకుండా తమ ఆస్తిని కాజేసిందని న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నారు ఆ వృద్ధ దంపతులు.తమ తల్లితండ్రుల దగ్గర ఉన్న ఆస్తి కాజేయాలనే తలంపుతో తమ చిన్న సోదరి వృద్ధులను కొన్ని రోజులు చూసుకుంటానని నమ్మించి తన ఇంటికి తీసుకెళ్ళిందని అనంతరం వారికి మాయమాటలు చెప్పి తమ పై లేనిపోని అపోహలు కల్పించి సంవత్సర కాలంగా తమ దగ్గరకు రాకుండా చేసిందని వికలాంగుల పెన్షన్ ఇప్పించే నెపంతో డూప్లికేట్ పాసుపుస్తకాలు సృష్టించి 1.12 ఎకరాల పొలం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడమే కాక బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తాన్ని కాజేశారని వాపోయాడు పెద్ద కుమారుడు సోమయ్య చారి.ఇప్పుడు వారి సంరక్షణ బాధ్యతలు చూసుకోకుండా వారిని వదిలి వెళ్లిపోయారని అక్రమంగా పట్టా చేసుకున్న భూమి తిరిగి తమ తల్లితండ్రులకు వచ్చేలా చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు పెద్ద కుమారుడు సోమయ్య చారి.

# ప్రతి బీసీ ఇంజనీరింగ్ విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించాలంటూ...

## బిసి యూత్ ఆధ్వర్యంలో సిఎం కార్యాలయానికి ఉత్తరాలు పోస్ట్




మిర్యాలగూడ, జూన్ 25,( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదివే ప్రతి బీసీ విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలని కోరుతూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడలో ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్టు ద్వారా ఉత్తరాలు పంపే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గతంలో ఇంజనీరింగ్ విద్య ప్రతి పేద విద్యార్థికి అందుబాటులో ఉండాలని ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి బీసీ విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకొని ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత బీసీ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందని ద్రాక్షాలా మారిందని, 10,000 లోపు ర్యాంకు నిబంధన పెట్టి చాలామంది పేద విద్యార్థులను ఇంజనీరింగ్ చదివే అవకాశం లేకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన నిర్ణయం వలన ఎంతోమంది పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వమైన బీసీ విద్యార్థుల పట్ల ప్రేమ చూపించి ఇంజనీరింగ్ చదివే ప్రతి పేద విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్లపూడి శ్రీనివాస్,బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహా, బీసీ యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి మహేశ్వరపు నరేష్,బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు హరి, నవీన్, కిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు నేస్తం కార్యక్రమంలో రైతు భరోసాపై సలహాలు సూచనలు

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

పెన్ పహాడ్ జూన్ 25(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని పెన్ పహాడ్ రైతు వేదికలో సూర్యాపేట డివిజన్ స్థాయి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్(25-06-2024) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా పథకం విధి నిర్వహణలో తీసుకోవలసిన ప్రామాణికల గురించి వివిధ జిల్లాల రైతుల నుండి సలహాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు అదర్స్, కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్, సూర్యాపేట ఏవో దినకర్,చివ్వెంల ఏవో ఆశాకుమారి, ఆత్మకూర్ ఏవో దివ్య, క్లస్టర్ ఏ ఈ ఓ లు డి.సంధ్య , గోపి, మనోజ్ కుమార్, సుష్మా



స్వరాజ్ ,రేణుక ,సూర్యపేట డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు జూలకంటి వెంకటరెడ్డి, కీర్తి శీను,సోంటి శ్రీను, నాగరాజు సతీష్ నరేష్ ఊరుకొండ రాధాకృష్ణ,రంగినేని లక్ష్మి కాంతరావు, విజయ్ కుమార్,మోహన్ రావు, దేవేందర్, మాధవరావు, వెంకులు, నాగేష్,దుర్గయ్య, మహబూబ్ అలీ, సముద్రాల లక్ష్మయ్య , నాగసరి, తదితరులు పాల్గొనడం జరిగింది

## మాదకద్రవ్యాల నిర్మూలనపై టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



మిర్యాలగూడ, జూన్ 25,( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ పట్టణంలోని టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం స్టేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో మాదకద్రవ్యాల నిర్మూలన – అరికట్టటలో నా పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగార్జున మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని, ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం బుధవారం నాడు ర్యాలీ కార్యక్రమంలో ప్రముఖుల చేత బహుమతులు అందజేస్తామని తెలిపారు.

# ప్రాజెక్టులు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**



నల్లగొండ జూన్ 25(ప్రజాజ్యోతి): ప్రాజెక్టులు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భూసేకరణ, పునరావాస కేంద్రాలపై రెవెన్యూ ,ఇరిగేషన్,ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ప్రత్యేకించి నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ఎక్కడా పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలని, ప్రభుత్వ ప్రాధాన్యత ప్రకారం వాటిని పూర్తి చేయాలని, మొదటి ప్రాధాన్యత తో వాటిని పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన పనులన్నీటిని తక్షణమే మొదలుపెట్టి పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా ఆర్డీవోలది ముఖ్యపాత్ర అని అన్నారు .పెండింగ్ లో ఉన్న ప్రతి పనిని ప్రారంభించి ముందుకెళ్లాల్సిందిగా ఆయన కోరారు. పనులు ఆషామాషీగా కాకుండా, ఫలితం లభించే విధంగా చేయాలని అన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, ఒండ్రు మట్టి వంటివి ఆపాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులతో పాటు, ఇరిగేషన్ అధికారులపై సైతం ఉందని అన్నారు. అలాగే ఎవరైనా ప్రభుత్వ స్థలాలు, చెరువులు, ఆస్తులను ఆక్రమించినట్లయితే వాటిని తొలగించడమే కాకుండా, పోలీసులకు సమాచారం అందించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకించి చెరువులను కాపాడుకునే బాధ్యత ఇరిగేషన్ శాఖ పై ఉందని, ఇందుకు రెవెన్యూ పోలీస్ సహకారం తీసుకోవాలని సూచించారు. అలాగే ఇసుక విషయంలో నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అనుమతించిన వారు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో ఇసుక అక్రమ రవాణా జరగడానికి వీలులేదని, ఈ విషయంలో నల్గొండ టీం చురుకుగా పని చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆస్తులన్నింటిని సంరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిపై ఉందని తెలిపారు. అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులు, పనులవారీగా భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ పనులపై సమీక్షించారు. ఈ సమావేశానికి నల్గొండ ఆర్డీఓ రవి, దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,స్పెషల్ డిప్యూటీ శ్రీదేవి, తహసిల్దారులు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.



# ప్రభుత్వ వైద్యులు సాధారణ ప్రసవాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి

**విధులలో సమయపాలన పాటించాలి**
**సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి**
**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



నల్లగొండ జూన్ 25(ప్రజాజ్యోతి): వర్షాకాలం ప్రారంభమైనందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్ నుండి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో ఏ ఒక్కరు వ్యాధుల బారిన పడకుండా చూడాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే తక్షణమే ఆయా గ్రామాలకు వెళ్లి చికిత్స అందించాలని, అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ బృందాలతో మెడికల్ బృందాలు సమన్వయం చేసుకొని వెళ్లాలని తెలిపారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నిరంతరం అందించే సేవలలో ఎలాంటి ఆటంకం లేకుండా అందించాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ఎవరైనా అనధికారికంగా విధులకు గైహాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ప్రతి ఆరోగ్య కేంద్రానికి ఆయా అంశాలపై లక్ష్యాన్ని నిర్దేశించడం జరుగుతుందని, ముఖ్యంగా మండల బృందాల ద్వారా అవుట్ పేషెంట్ల సంఖ్యను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తప్పనిసరిగా వైద్యం కోసం వచ్చిన రోగుల నుండి మొబైల్ నెంబర్లు రిజిస్టర్ చేసుకోవాలని, ఓపిని పద్ధతి ప్రకారం నిర్వహించాలని తెలిపారు.ప్రత్యేకించి ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలని, సిజేరియన్ తగ్గించాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి ఆశ వర్కర్ సరైన విధంగా పనిచేయాలని, గ్రామ స్థాయి బృందంతో కలిసి పని చేయాలని ఆదేశించారు .ప్రతి గర్భిణి తప్పనిసరిగా వైద్యారోగ్య కేంద్రంలో నమోదు కావాలని, ఎట్టి పరిస్థితులలో పరీక్షలు తప్పిపోరాదని, ఒకవేళ ఏఎన్సీ జరగకుండా నేరుగా కాన్పుకు వచ్చినట్లయితే సంబంధిత ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు బాధ్యత వహించవలసి ఉంటుందని చెప్పారు. జిల్లాలోని ఆయా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో గర్భస్రావాలు నమోదు కావడంపై ఈ అంశాన్ని ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ప్రస్తావిస్తూ గర్భస్రావాలు కావడానికి గల కారణాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు, ఉప కేంద్రాలు సైతం క్రమ పద్ధతిలో పనిచేయాలని, ఇకపై వైద్య ఆరోగ్యశాఖ సంబంధించి ప్రతి రెండు వారాలకు ఒకసారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు సరైన వైద్యం అందించడమే కాకుండా, మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయంగా వైద్య ఆరోగ్యశాఖ పనిచేయవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళ్యాణ చక్రవర్తి, డి సి హెచ్ ఎస్ మాతృనాయక్ తదితరులు హాజరయ్యారు.



# జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

**ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి**
**సాంకేతిక సమస్యల వల్ల ప్రమాదాలు జరగొద్దు**
**జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ లో కలెక్టర్ సి నారాయణ రెడ్డి**




నల్లగొండ జూన్ 25(ప్రజాజ్యోతి): జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం నల్గొండ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సి నారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ జరిగింది. రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీస్, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులు 65, 167, 565, 365 లతోపాటు నార్కట్పల్లి నుండి అద్దంకి వెళ్లే రాష్ట్ర రహదారు లపై మొత్తం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను 58 బ్లాక్ స్పాట్స్ గా పోలీసులు గుర్తించారు. వీటిలో అత్యధికంగా హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి 65 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. జాతీయ రహదారి 65 పై చిట్యాల మండలం పెద్దకాపర్తి, చిట్యాల, నార్కెట్పల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి, ముత్యాలమ్మ గూడెం, కట్టంగూరు, ఇనుపాముల, టేకుమట్ల ప్రాంతాల్లో....... జాతీయ రహదారి 167 పై కొండ భీమనపల్లి, మీనాక్షి హోటల్, అంగడిపేట ఎక్స్ రోడ్, పెద్దవూర వై జంక్షన్, ఇబ్రహీంపేట, నిడమనూరు పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో........ రాష్ట్ర రహదారి 2 యన్ ఏ ఎం పై ఎల్లారెడ్డిగూడెం, చర్లపల్లి , పానగల్ ఫ్లైఓవర్, నందిపాడు, ఈదులగూడెం ప్రాంతాల్లో ప్రమాదాలు జరగడానికి గల కారణాలని రోడ్డు సేఫ్టీ అధికారి రిటైర్డ్ ఎస్పై అంజయ్య కలెక్టర్ ఎస్పీలకు తెలిపారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. అనంతరం వారం రోజుల్లో మళ్లీ ఒకసారి సమావేశం నిర్వహించి ప్రమాదాలు నివారించ డానికి అన్ని శాఖల సమన్వయంతో రహదారుల వారిగా సమీక్ష చేస్తామన్నారు. యన్ ఐ సి, వాళ్ళు ఐ ఆర్ ఏ డి అనే సాఫ్ట్వేర్ ని రోడ్డు ప్రమాదాల కోసం రూపొందించారని ఈ సాఫ్ట్వేర్ను అన్ని శాఖల అధికారులు ఉపయోగించి సమన్వయంతో రెస్పాండ్ కావాలని కలెక్టర్ కోరారు. జాతీయ రహదారి 565 పై దేవరకొండ రోడ్ లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాల వద్ద లిఫ్ట్ ఎస్కలేటర్ తో కూడిన ఫుటోవర్ బ్రిడ్జ్ ను రోడ్డు సేఫ్టీ కమిటీ ఆమోదించి రాష్ట్రానికి పంపిస్తామని, బ్లాక్ స్పాట్స్ పై తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల కారణాలు తెలిపాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేడ్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుంట చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ యాకూబ్, జాతీయ రహదారుల ఈఈ రాజేందర్, డి ఈ రాజశేఖర్, డి ఈ గణేష్, ఏ ఈ మహమూద్, ఎక్సైజ్ సూపరిండెంట్, ఆర్టీవో లావణ్య, ఆర్టీసీ అధికారులు, రోడ్ సేఫ్టీ అధికారి రిటైర్డ్ ఎస్పై అంజయ్య, ఐ ఆర్ డి ఏ డేటా కలెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాత్రిళ్ళు పట్టణ రోడ్లపై ఆకతాయిలను, యువకులను కట్టడి చేయాలి

**సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనికి**
**ఎస్పీ సన్ప్రీత్ సింగ్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 25 (ప్రజాజ్యోతి):సూర్యాపేట పట్టణ పియస్ సరిహద్దులు,పియస్ పరిధిలో నమోదయ్యే నేరస్వభావం గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఎస్పి సన్ప్రీత్ సింగ్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో అక్రమ కార్యకలాపాలు,అక్రమ వ్యాపారాలు,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,రాత్రిపూట యువకులు,ఆకతాయిల కదలికలను పూర్తిగా అరికట్టాలని పట్టణ పోలీసులను ఆదేశించారు.గంజాయి వినియోగించే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పట్టణంలో గంజాయిని నిర్మూలించాలని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయాలని,నిత్యం తనిఖీలు చేయాలని అన్నారు.పట్టణ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచి నేరాలకు అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలను కవర్ చేయాలని అన్నారు.కేసులు పెండింగ్ ఉండకుండా పని చేయాలి,నైపుణ్యంతో కేసుల దర్యాప్తు చేయాలని అన్నారు.ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్గా ఉంచాలని సూచించారు.అలాగే ట్రాఫిక్ పీఎస్,సీసీఎస్ పీఎస్లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవి,పట్టణ ఎస్ ఐ లు కుషలవ, లోకేష్, బాలకృష్ణ, మహేందర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగాన్ని రూపుమాపాలి

**సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



పెన్ పహాడ్ మండలం జూన్ 25(ప్రజా జ్యోతి): నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు.మంగళవారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో. ప్రపంచంలోనే ఇప్పుడు అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ అవతరించిందని , మనదేశంలో పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా వసతులు పెరగడం లేదని, ప్రజల సంఖ్య పెరుగుతుంది కానీ వారికి విద్య వైద్యం ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఉండడం లేదని, అందువల్ల నిరుపేద, పేద,మధ్యతరగతి, దిగువ తరగతి జీవుల జీవన విధానం ఏరోజుకారోజు అస్తవ్యస్తంగానే ఉంటున్నదని, ప్రభుత్వ బడ్జెట్ లో ఆరోగ్యం విద్యా వంటి ప్రాధాన్యత గల రంగాలకు నిధుల కేటాయింపు నామమాత్రంగా ఉండటం వల్ల మానవ వదలపై ప్రభావం చూపుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారని, మన దేశంలో నాటికి 80 శాతం ప్రజలకు ఆధారమైన వ్యవసాయం కూడా కుదేలైపోయిందని, వ్యవసాయ రంగాన్నినిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నం చేయడం అత్యంత విచారకరమని వ్యవసాయాన్ని కార్పోరేటీకరణ చేయాలని వ్యవసాయాన్ని ధ్వంసం చేయాలని నల్ల చట్టాలు తెచ్చేందుకు సాక్షాత్తు ప్రధానమంత్రి పూనుకోవడం అత్యంత బాధాకరమని, ప్రజాకర్షక పథకాలకు బడ్జెట్ ప్రభుత్వం సరిపోతుందని ఓట్ల కోసం, అధికారం కోసం ప్రజలను బిచ్చగాళ్లుగా మారుస్తున్న ఈ ప్రభుత్వాలు తీరు మారనంతవరకు మన పరిస్థితి ఇంతే అని, నిరుద్యోగ సమస్య ఇంత తీవ్రంగా ఉండడం వలన ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి బంగపాటు కలిగిన విషయాన్ని పాలకులు గమనంలో ఉంచుకోవాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు

## జూలై 2న తిరుమలగిరి సంత వేల

తిరుమలగిరి జూన్ 25 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే సంత వేలాన్ని జులై రెండున మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నామని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి తెలిపారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 25 సంవత్సరంలో పశువుల గొర్రెల మేకల సంత తైబజార్ దళారీ లైసెన్స్ పేడ కబేల నిర్వహించు హక్కును బహిరంగ వేలం వేయనున్నామని తెలిపారు. వేలములో పాల్గొను వారు జూలై 1 న సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు పశువుల సంతకు ఐదు లక్షలు, గొర్రెలు మేకలు మూడు లక్షలు , తై బజార్ రెండు లక్షలు డిపాజిట్ స్టేట్ బ్యాంకు ద్వారా డీడీలు స్వీకరించబడును, డీడీలు మున్సిపాలిటీ కమిషనర్ తిరుమలగిరి పేరు మీద ఉండాలి పాటదారి యొక్క ఫోటోను పురపాలక సంఘంలో ఇచ్చి రసీదు పొందినవారు వేలములు పాల్గొనుటకు అర్హులనీ వివ రించారు

## రఘువీర్ను సన్మానించిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు



హాలియా, జూన్ 25 (ప్రజా జ్యోతి) : నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా ఢిల్లి పార్లమెంట్ హాల్ లో మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన కుందూరు రఘువీర్ రెడ్డిని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర రామ్ సింగ్ నాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో రఘువీర్కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ నాయక్, పార్టీ నాయకులు**

దేవరకొండ ,జూన్25(ప్రజా జ్యోతి) : నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా ఢిల్లి పార్లమెంట్ హాల్ లో మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన కుందూరు రఘువీర్ రెడ్డిని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంసింగ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర రామ్ సింగ్ నాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్,దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

